# కాంగ్రెస్‌కు నై.. బీఆర్ఎస్‌కు జై

**అజయ్‌కుమార్‌కు పలు సంఘాల మద్దతు**

**ఖమ్మం నగరాన్ని సీతాకోక చిలుకలా అభివృద్ధి చేశా..**

**మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**


మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజలు


ఇంటింటి ప్రచారం చేస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, నవంబర్ 28: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ పలు సంఘాలు, వివిధ రంగాల ప్రజలు మద్దతు తెలిపారు. మంగళవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో పువ్వాడ పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలోని బర్హాన్ పురంలో ముదిరాజ్ సంఘం, మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ దోరేపల్లి శ్వేత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనంత రామయ్య, ప్రతాప నేని నర్సింహా రావు, ఎస్‌పీబీ కిశోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, లింగనబోయిన లక్ష్మణ్, అత్కురి హనుమాన్ తదితరులు ఉన్నారు. 53వ డివిజన్‌లో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎన్నికల్లో తనను గెలిపించాలని పువ్వాడ ప్రజలను కోరారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీ విద్య, అమరగాని వెంకన్న, మేదరమెట్ల స్వరూపరాణి పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, కురాకుల నాగభూషణం, అమరగాని వెంకన్న, అల్లం దుర్గారావు, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు పాల్వంచ, షకీన, సిద్దా సాహెబ్, సంజీవ రావు, ఏర్పుల సుదర్శన్, అల్లం నర్సింహా రావు తదితరులు ఉన్నారు. శ్రీరాం హిల్స్ నందు వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు అధ్వర్యంలో జరిగిన మావేశంలో చెరుకూరి, మెంతుల శ్రీశైలం, నకిరికంటి సతీశ్, కోటేశ్వరరావు, బొమ్మ, కొప్పు నరేశ్, జీవై నరేష్ తదితరులు ఉన్నారు. ఆయా సమావేశాల్లో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగర రోడ్లు ఒకప్పుడు చాలా దుర్భరమైనవిగా వుండేవని, కానీ మీ అజయ్ అన్న వచ్చాక ఎలా ఉందో గుర్తించాలని, నలువైపులా ఆరు వరుసల రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ఖమ్మంలో ఉన్న అన్ని కూడళ్ళన్ని ఫౌంటెన్లతో ఖమ్మానికి కొత్త అందాన్ని తీసుకొచ్చానని, ఇంటర్నల్ రోడ్స్, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ఇంటింటికీ తాగు నీరు ఇచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించానని, అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల రవాణా సౌకర్యాన్ని మెరుగు పరిచే క్రమంలో కొత్త హైటెక్ బస్టాండ్‌ను నిర్మాణం చేశానని, హైదరాబాద్ తరువాత అంత పెద్ద బస్టాండ్ ఖమ్మంలోనే ఉందని, పాత బస్టాండ్‌ని లోకల్, సిటీ బస్టాండ్‌గా మార్చామన్నారు. నా ప్రాణం ఉన్నంత వరకు పాత బస్టాండ్ కొనసాగుతుందని, ప్రజలకు అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన మీ అజయ్ అన్న కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

**పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటి ప్రచారం**

ఖమ్మం, నవంబర్ 28: అభివృద్ధికి, అహంకారానికి మధ్య ఖమ్మంలో పోటీ జరుగుతుందని, ప్రజలు అభివృద్ధి వైపు నిలబడి అజయ్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన సతీమణి వసంతలక్ష్మి ప్రజలను కోరారు. మంగళవారం ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలోని 54 డివిజన్‌లో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ఆధ్వర్యంలో వసంతలక్ష్మి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. మహిళలను పలకరిస్తూ, వృద్ధుల యోగ క్షేమాలు అడుగుతూ, చిన్నారులను ముద్దాడుతూ ఓట్లు అభ్యర్థించారు. అజమ్ గెలుపు ద్వారా అభివృద్ధిని కోరుకున్నవారు అవుతారని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నగరంలో దాదాపు 3 వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా అజయ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయుకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్‌చార్జి కొల్లు పద్మ, డివిజన్ నాయకులు పోట్ల శ్రీదేవి, శ్రీకాంత్, రాధిక, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన జాదవ్ జై కుమార్, తండ్రి: జాదవ్ అరుణ్, వయస్సు: 36 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.2-3-97/1/4, గాంధీచౌక్, ఖమ్మం, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా వారి సూచనల మేరకు జారీచేయు ప్రకటన ఏమనగా!

నా క్లయింటు తన పేరున ఉన్న స్థిరాస్తి లింక్ దస్తావేజులు నెం.5267/2019, తేది: 04-12-2019 మరియు దస్తావేజు నెం.5034/2019, తేది: 22-11-2019, మధిర సబ్ రిజిష్టర్ గల దస్తావేజులు తేది: 13-11-2023న నా క్లయింటు తన బ్యాగులో పెట్టుకొని గాంధీచౌక్ ఇంటి నుండి గాంధీ చౌక్ సెంటర్‌కు వెళ్ళుతుండగా మార్గమధ్యలో తన బ్యాగు పడిపోయినది. ఆ బ్యాగు నందు పైన తెలిపిన స్థిరాస్తి దస్తావేజులు నెం.5267/2019, తేది: 04-12-2019 మరియు దస్తావేజు నెం.5034/2019, తేది: 22-11-2019, మధిర సబ్ రిజిష్టర్ గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింద తెలుపబడిన చిరునామాకి 3 రోజులలో తెచ్చి ఇవ్వగలరు. దస్తావేజులు ఎవరైనా వారి సొంత అవసరములకు ఉపయోగించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. తరువాత నన్ను ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

సం/- నార్లపాటి అరుణ్ కుమార్,
గోరింట్ల శాంతారావు, అడ్వకేట్స్
టీయన్‌జీఓస్ కాలనీ, ఖమ్మం. సెల్: 8099002137

# జిల్లాలో అన్ని స్థానాలు బీఆర్ఎస్‌వే..

**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**

**రైతుబంధును అడ్డుకున్న కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు**



ఖమ్మం, నవంబర్ 28: ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అన్ని సీట్లను గెల్చుకోబోతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీ నామా మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. యావత్ తెలంగాణ సమాజం కేసీఆర్‌నే సీఎం గా కోరుకుంటుందన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ప్రచారంలో ఊరూ వాడా కదలివచ్చి, అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు, బూత్ లెవల్ కమిటీ సమావేశాలతో పాటు ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశాలు, రోడ్డు షోలు, ఇంటింటా ప్రచార కార్యక్రమాలు, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలతో పాటు 29 మండలాలు, నాలుగు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లో అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడికెళ్లినా జనం పార్టీ అభ్యర్థులకు ఎదురేగి పూలు చల్లి హారతులు, గజ మాలలు, కోలాటాలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికి, ఎంతో ప్రేమతో ఆదరించారన్నారు. జిల్లాలో 10కి 10 స్థానాలు గెలవడం ఖాయమైందని, అన్ని స్థానాలు మావేనని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొని బీఆర్ఎస్‌కే మద్దతు తెలిపారు. రైతుబంధు సాయం చేయాలని సీఎం ఈసీ అనుమతి తీసుకోగా కాంగ్రెస్ స్వార్థంతో అడ్డుకున్నదని, ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు, రైతులు ఆ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమని నామా పేర్కొన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పక్షంగానే ఉన్నారని, బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని నామా స్పష్టం చేశారు. ప్రజల చేతిలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని నామ ప్రకటనలో వెల్లడించారు.

# బీఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం


ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపాలెం, నవంబర్ 27: బీఆర్ఎస్ సర్కార్ హయాంలోనే ఖమ్మం నగరం సమగ్రాభివృద్ధిని సాధించిందని, మరోమారు అఖండ విజయాన్ని అందిస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రచారం చివరిరోజైన మంగళవారం పాండురంగాపురంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, డివిజన్ ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకే మన ఓటు, పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పుర వీధులన్నీ తిరిగారు. గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ర్యాలీకి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. డివిజన్ అధ్యక్షుడు నర్రా యల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో నాయకులు కుర్రా మాధవరావు, చిలుమూరు కోటి, హెచ్ ప్రసాద్, మేడబోయిన ఉపేందర్, కెచ్చెల రాజు, చిలుకోటి సుబ్బారావు, యండీ ఫయాజ్, కొట్నాల ఉపేంద్రాచారి, గాదె ఉపేందర్, కొట్టె నాగేంద్రబాబు, సుధాకర్, కొండల్, షేక్ మధార్, హతీరామ్, తూటిపల్లి రమేశ్, పెద్ద మల్లేశం, పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
మన రాష్ట్రం మన పత్రిక
Classifieds

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

# మూడో దశ ర్యాండమైజేషన్ పూర్తి

మామిళ్లగూడెం, నవంబర్ 28: జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి, కానా రామ్, సత్యేంద్ర సింగ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1456 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించామని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పోలింగ్ కేంద్రం వద్ద నవంబర్ 29 రాత్రి బస ఉండేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఖమ్మం రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, పాలేరు, మధిర, సత్తుపల్లి రిటర్నింగ్ అధికారులు ఎం.రాజేశ్వరి, జి.గణేష్, అశోక్ చక్రవర్తి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ అధికారి రాంప్రసాద్, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616